AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in

## పోతంగల్‌లో నాట్య ప్రదర్శన



2



2

## జూనియర్ కాలేజీల ఫేర్‌వేల్ పార్టీ

## బీఆర్ఎస్ కార్పొరేటర్ కీలకం



**అక్షర టుడే, ఇందూరు:** నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు ఫలితాలు ఎవరికీ స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. దీంతో మేయర్ పీఠం రసవత్తరం కానుంది. ప్రధానంగా 37వ డివిజన్ నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మి కీలకంగా మారారు. ఇటు బీజేపీ..అటు కాంగ్రెస్ నేతలు సదరు బీఆర్ఎస్ తరఫున గెలిచిన అభ్యర్థిని తమ పార్టీ వైపు రావాలంటూ అభ్యర్థిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రాంభూపాల్ రాగా..అభ్యర్థి ఇంటి వద్దకు బీజేపీ నాయకులు చేరుకున్నట్లు సమాచారం.



మున్సిపల్ ఎన్నికల పోరు ముగిసింది. ఉమ్మడి జిల్లా ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. కీలకమైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కామారెడ్డి మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. ఈ రెండు చోట్ల ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. కాగా.. మిగిలిన చోట్ల కాంగ్రెస్ సత్తా చాటింది. మొత్తం ఒక మున్సిపల్ కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలు ఉండగా.. రెండు చోట్ల హంగ్ ఏర్పడింది. మిగతా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రాల్లో హంగ్ రావడంతో ఏ పార్టీ అధికారం దక్కించుకుంటుందనే ఉత్కంఠ నెలకొంది. అన్ని పార్టీలు తమ అభ్యర్థులు చేజారకుండా చర్యలు చేపట్టాయి.

– అక్షరటుడే, ఇందూరు/కామారెడ్డి




# మూడుచోట్ల హంగ్



■ నిజామాబాద్, కామారెడ్డి, బోధన్‌లో తేలని ఫలితం ■ స్పష్టమైన తీర్పునివ్వని ఓటర్లు ■ మిగతా చోట్ల కాంగ్రెస్ హవా..

ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు ఏడు మున్సిపాలిటీలకు ఈ నెల 11న పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. అన్ని పార్టీలు గెలుపే లక్ష్యంగా తీవ్రంగా శ్రమించాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే ఆరు మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. బోధన్, భీమ్‌గల్, ఆర్మూర్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుందలో స్పష్టమైన మెజారిటీ సాధించి ఛైర్ పర్సన్ పదవిని దక్కించుకోనుంది.

### కామారెడ్డిలో..

కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ రేపాయి. మొత్తం 49 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 19, బీజేపీ 16, బీఆర్ఎస్ 11, స్వతంత్ర అభ్యర్థులు 3 స్థానాల్లో గెలుపొందారు. అధికార కాంగ్రెస్ కామారెడ్డిలో విజయం సాధిస్తుందని అంతా భావించారు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చాయి. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి మున్సిపల్ ఛైర్ పర్సన్ రేసులో ఉన్న అభ్యర్థులు ఓడిపోవడం గమనార్హం. కామారెడ్డిలో మున్సిపల్ పదవి దక్కాలంటే 25 మంది వార్డు సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం ఏ పార్టీకి అన్ని సీట్లు రాలేదు. స్వతంత్ర అభ్యర్థులు మద్దతు తెలిపినా కాంగ్రెస్ బలం 22 అవుతుంది. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ కలిస్తే మెజారిటీ వస్తుంది. అయితే ఆ రెండు పార్టీలు కలుస్తాయా.. లేక ఎక్స్ ఆఫిషియో మెంబర్లు, స్వతంత్ర అభ్యర్థులతో కాంగ్రెస్ పీఠం కైవసం చేసుకుంటుందా చూడాలి.



### ఆర్మూర్ హస్తగతం

ఆర్మూర్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 36 వార్డులకు గాను 19 వార్డులను కాంగ్రెస్ గెలుచుకుంది. బీజేపీ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ ఐదు స్థానాలకు పరిమితమైంది. ఎంఐఎం ఒక స్థానం, నాలుగు చోట్ల స్వంతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.

### భీమ్‌గల్‌లో కాంగ్రెస్ హవా

భీమ్‌గల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతను చాటుకుంది. మొత్తం 12 వార్డులకు గాను 8 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు. మిగిలిన నాలుగు వార్డులను బీఆర్ఎస్ గెలుచుకుంది. ఇక్కడ బీజేపీ ఖాతా తెరవలేదు.

### బోధన్‌లో పీఠం ఎవరికో ..

బోధన్ బల్దియాలో మొత్తం 38 వార్డులు ఉన్నాయి. 17 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. 12 వార్డుల్లో ఎంఐఎం గెలుపొందగా.. బీజేపీ మూడు స్థానాల్లో, బీఆర్ఎస్ 5 స్థానాల్లో గెలిచాయి. స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో విజయం సాధించారు. మెజారిటీకి కావాల్సిన సీట్లు సొంతంగా ఏ పార్టీ దక్కించుకోలేదు. దీంతో మున్సిపల్ పీఠాన్ని ఎవరూ దక్కించుకుంటారోననే ఉత్కంఠ ఉంది.

### చేజిక్కిన బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 19 వార్డులకు కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఎంఐఎం 1, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. దీంతో కాసుల విజయ బాలరాజ్ మున్సిపల్ ఛైర్మన్ కానున్నట్లు సమాచారం.

### ఎల్లారెడ్డిపై కాంగ్రెస్ జెండా

ఎల్లారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగుర వేసింది. మొత్తం 12 వార్డులు ఉండగా.. హస్తం పార్టీ 10 వార్డులను గెలుచుకొని భారీ మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ ఒకటి, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

### బిచ్కుంద కాంగ్రెస్ కైవసం

బిచ్కుంద మున్సిపాలిటీని అధికార పార్టీ కైవసం చేసుకుంది. మొత్తంగా 12 వార్డులు ఉండగా.. 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మిగితా రెండు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. ఇక్కడ బీజేపీ ఖాతా తెరవలేదు.

### నిజామాబాద్‌లో..

నిజామాబాద్ నగర పాలక సంస్థలో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. మొత్తం 60 సీట్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 18, ఎంఐఎం 13, బీఆర్ఎస్ ఒక స్థానాన్ని దక్కించుకుంది. 31 స్థానాలు సాధిస్తే మేయర్ పీఠాన్ని దక్కించుకోవచ్చు. ఇప్పుడు ఏ పార్టీకి మెజారిటీ రాకపోవడంతో మేయర్ పీఠాన్ని ఎవరు కైవసం చేసుకుంటారనే ఉత్కంఠ నెలకొంది. నగర అభివృద్ధి కోసం అవసరం అయితే ఎంఐఎంతో కలుస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దీంతో ఆ రెండు పార్టీలు కలిసి మేయర్ పదవిని కైవసం చేసుకుంటాయా.. లేక ఎక్స్ ఆఫిషియో ఓట్లతో బీజేపీ గట్టెక్కుతుందా చూడాలి. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఆ రోజులోపు రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది.

## కౌంటింగ్ కేంద్రం వద్ద జర్నలిస్టుల నిరసన



**అక్షరటుడే, కామారెడ్డి :** కౌంటింగ్ కేంద్రం లో జర్నలిస్టులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని జర్నలిస్టులు ఆరోపించారు. ఈ మేరకు కలెక్టరేట్ రహదారిపై డీపీఆర్‌వో అధికారి నిర్లక్ష్య వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ జర్నలిస్టులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. కౌంటింగ్ ప్రారంభమై గంటన్నర గడుస్తున్నా ఓట్లు లెక్కింపు ప్రక్రియపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయలేదని, కౌంటింగ్ ఏజంట్లతో పాటు జర్నలిస్టులను కూర్చోబెట్టారని మండిపడ్డారు. పిలిచి పాసులిచ్చి అవమానించారని ఆరోపించారు. పాసులు ఉన్న జర్నలిస్టుల పై ఆంక్షలు విధిస్తూ పోలీసులు అడ్డుకోవడాన్ని తప్పుపట్టారు. ఫలితాలకు సంబంధించిన డిస్‌ప్లే ఏర్పాటు చేయలేదని, ఇతరులు చెప్తే ఫలితాలు తెలుసుకునే పరిస్థితి లేదన్నారు. వెంటనే డీపీఆర్‌వోను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఎన్ని గంటలైనా రోడ్డుపై నుంచి కదిలే ప్రసక్తి లేదని భీష్మించారు. దాంతో పోలీసులు జర్నలిస్టులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

## కామారెడ్డిలో భార్యాభర్తల విజయం



**అక్షరటుడే, కామారెడ్డి:** కామారెడ్డి మున్సిపాలిటీ చరిత్రలో కౌన్సిలర్లుగా భార్యాభర్తలు మొదటిసారి విజయం సాధించారు. ఇద్దరు కూడా బీఆర్ఎస్ తరఫున పోటీచేసి గెలుపొందారు. కామారెడ్డి మున్సిసలఖ పరిధిలోని 47వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికల్లో గెరిగంటి స్వప్న పోటీ చేసి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సైతం ఆమె విజయం సాధించారు.

### 46వ వార్డు నుంచి భర్త..

స్వప్న భర్త గెరిగంటి లక్ష్మీనారాయణ 46వ వార్డులో పోటీ చేశారు. ఆ వార్డులో అధికార పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ కౌన్సిలర్ కన్నయ్యపై 400 ఓట్లకు పైగా భారీ మెజారిటీతో గెరిగంటి లక్ష్మీనారాయణ విజయ బావుటా ఎగురవేశారు.

## నిజామాబాద్ కౌంటింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత



**అక్షరటుడే, ఇందూరు :** నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో కౌంటింగ్ కేంద్రం బయట స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆయా రాజకీయ పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేయడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. నిబంధనల ప్రకారం ఎటువంటి ర్యాలీలకు అనుమతులు లేనందున పోలీసులు వారిని అక్కడి నుంచి పంపివేశారు. నగరంలోని పలు డివిజన్లలో ఫలితాలు వెలువడుతున్నాయి. అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య పోరు తీవ్రంగా ఉంది. మరోవైపు ఎంఐఎం సైతం పలు స్థానాల్లో విజయం సాధించింది. తుది ఫలితాలు వచ్చే వరకు కార్పొరేషన్ పీఠం ఎవరిదో చెప్పలేని పరిస్థితి ఉంది. మరికొద్ది సేపట్లో అన్ని వార్డుల ఫలితాలు లేలనున్నాయి.

## ఎన్నికల కౌంటింగ్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ



**అక్షరటుడే, నిజామాబాద్ క్రైం:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ పరిధిలో జరుగుతున్న కౌంటింగ్ భద్రత ఏర్పాట్ల ప్రక్రియను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధ ఆజ్ఞలు విధించామన్నారు. ఇందుకు అనుగుణంగా అంతకంటే ఎక్కువ మంది గుమి గూడవద్దన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సాయుధ బలగాలు క్విక్ రెస్పాన్స్ టీమ్స్ నిరంతరం పహారా కాస్తున్నాయని, కౌంటింగ్ హాలు లోకి కేవలం అభ్యర్థులు వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని మాత్రమే అనుమతించాలని అందరూ తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని సూచించారు. అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి శాంతియుతంగా కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన చూడాలని తెలిపారు. నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, నిజామాబాద్ టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, రూరల్ సీఐలు సురేష్ కుమార్, శ్రీనివాస్, వినోద్, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు ఎన్నికల పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపించాయి..

### తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టాం కట్టారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన నిజామాబాద్ లో మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిన విషయం తెలిసిందే. దీనిపై మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో విజయం సాధించామన్నారు. రాష్ట్రంలో 70 నుంచి 75 శాతం మున్సిపల్ వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసినా కూడా 25 శాతం సీట్లు సాధించలేదన్నారు. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో బీజేపీ, ఎంఐఎం మత విద్వేషాలు రెచ్చగొట్టినా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామన్నారు. నిజామాబాద్‌లో గతంలో కాంగ్రెస్‌కు రెండు సీట్లు ఉండేవని, ఇప్పుడు 18 నుంచి 20 స్థానాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. ఎంఐఎంతో పొత్తు ఉంటుందా అనే ప్రశ్నకు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యాక సీనియర్ నాయకులతో చర్చించి వివరాలు వెల్లడిస్తామన్నారు. నగర అభివృద్ధి కోసం కావాల్సి వస్తే ఎంఐఎంతో కలుస్తామన్నారు.


8వ వార్డు (స్వతంత్ర అభ్యర్థి) సిద్ధి శ్రీధర్ ఆధిక్యం


7వ వార్డు (కాంగ్రెస్ అభ్యర్థి) మత్తమాల భాగ్యవతి గెలుపు


10వ వార్డు (కాంగ్రెస్ అభ్యర్థి) పద్మ శ్రీకాంత్ గెలుపు


11వ వార్డు (బీఆర్ఎస్ అభ్యర్థి ) లక్ష్మి రామగాళ్ల గెలుపు


4వ వార్డు (కాంగ్రెస్ అభ్యర్థి) దుంపల మంజుల గెలుపు


మూడో వార్డు (కాంగ్రెస్ అభ్యర్థి) కౌసర్ ఉన్నిస బేగం గెలుపు


9వ వార్డు (కాంగ్రెస్ అభ్యర్థి) తిరుపతి గెలుపు


రెండవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మంచిర్యాల మహేశ్వరి

# కాంగ్రెస్ ఖాతాలో చేరిన ఎల్లారెడ్డి మున్సిపాలిటీ

**అక్షరటుడే, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా జరిగిన పోరులో చివరకు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ మేరకు మున్సిపాలిటీ లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది.

### గెలిచిన అభ్యర్థులు వీరే..

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 1వ వార్డు గాయత్రి( కాంగ్రెస్), 2వ వార్డు మహేశ్వరి(కాంగ్రెస్), 3వ వార్డు కౌసర్ ఉన్నీసా బేగం(కాంగ్రెస్), 4వ వార్డు దుంపల మంజుల (కాంగ్రెస్), 5వ వార్డు అట్కరి చంద్రయ్య (కాంగ్రెస్), 6వ వార్డు సయ్యద్ గఫార్ (కాంగ్రెస్), 7వ వార్డు భాగ్యవతి (కాంగ్రెస్), 8వ వార్డు సిద్ధి శ్రీధర్ (స్వతంత్ర), 9వ వార్డు గాదె తిరుపతి (కాంగ్రెస్), 10వార్డు పద్మ శ్రీకాంత్ (కాంగ్రెస్), 11వ వార్డు లక్ష్మీ రామగళ్ల (బీఆర్ఎస్ ), 12 ఎరుకల దశరథం(కాంగ్రెస్). కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పది వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించగా.. బీఆర్ఎస్ ఒక వార్డుకు పరిమితం అయింది. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందగా.. బీజేపీ ఖాతా తెరవలేదు.


ఆరవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గఫార్ గెలుపు


ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి గెలుపు


ఐదో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి అట్కరి చంద్రయ్య గెలుపు



12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దశరథం గెలుపు


1వ వార్డు నస్రిన్ బేగం (బీఆర్ఎస్)


2వ వార్డు జంగం రాజశేఖర్ (కాంగ్రెస్)


3వ వార్డు హకీమ్ (కాంగ్రెస్)


4వ వార్డు రుక్మిణి (కాంగ్రెస్)


5వ వార్డు కాసుల విజయ బాలరాజు (కాంగ్రెస్)


6వ వార్డు అంజుమ్ బేగం (బీఆర్ఎస్ )


7వ వార్డు సామల మానస (బీజేపీ )


8వ వార్డు దొనకంటి శ్యామల (కాంగ్రెస్)


9వ వార్డు పాశం ఆమని (బీజేపీ)


10వ వార్డు ఎరుకల నగేష్ (కాంగ్రెస్)


11వ వార్డు గడుముల లింగం (కాంగ్రెస్)


12వ వార్డు అంజా గౌడ్ (స్వతంత్ర)


13వ వార్డు ఖాలెక్ (కాంగ్రెస్)


14వ వార్డు నార్ల వసంత నందకిషోర్ (కాంగ్రెస్)


15వ వార్డు వంకార్ రమేష్ (కాంగ్రెస్)


16వ వార్డు గజ్జల మహేష్(బీజేపీ)

# బాన్సువాడలో గెలుపొందిన అభ్యర్థులు వీరే..


**అక్షరటుడే, బాన్సువాడ :** బాన్సువాడ మున్సిపాలిటీలో ఓట్ల లెక్కింపు ఉదయమే ప్రారంభమైంది. ఈ సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక బాన్సువాడ ఎస్ఆర్ఎన్కేలో కౌంటింగ్ జరుగుతోంది. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అనంతరం వార్డుల్లో ఓట్లను అధికారులు లెక్కిస్తున్నారు.

### వార్డుల్లో విజేతలు వీరే..

12వ వార్డులో అంజా గౌడ్ (స్వతంత్ర అభ్యర్థి),18వ వార్డు రేష్మ ఎజాజ్ (కాంగ్రెస్), 16వ వార్డు గజ్జల మహేష్ (బీజేపీ), 16వ వార్డు గజ్జల మహేష్ (బీజేపీ) 11 ఓట్లతో విజయం సాధించారు. 1వ వార్డులో నస్రిన్ బేగం (బీఆర్ఎస్), 14వ వార్డులో నార్ల వసంత నందకిషోర్ (కాంగ్రెస్), 5వ వార్డు కాసుల విజయ బాలరాజ్, 7వ వార్డు సామల మానస (బీజేపీ) , 10వ వార్డు ఎరుకల నగేష్ (కాంగ్రెస్), 11వ వార్డు గడుముల లింగం (కాంగ్రెస్), 2వ వార్డు జంగం రాజశేఖర్ (కాంగ్రెస్)చ 19వ వార్డు ఎండీ మక్బూల్ (బీఆర్ఎస్), బాన్సువాడ 6వ వార్డు అంజుం బేగం, 15వ వార్డు వంకార్ రమేష్ (కాంగ్రెస్), 4వ వార్డు రుక్మిణి (కాంగ్రెస్) విజయం సాధించారు.

### కట్టుదిట్టమైన భద్రత మధ్య..

కౌంటింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కౌంటింగ్ పరిసరాల్లో పహారా కాస్తున్నారు. అలాగే గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోని అనుమతించారు.


17వ వార్డు ఫర్హానాజ్ (ఎంఐఎం)



18వ వార్డు రేష్మ బేగం ఎజాజ్ (కాంగ్రెస్)


19వ వార్డు ఎండి మక్బూల్ (బీఆర్ఎస్)

## ఆరుగురిని హత్యచేసిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష

**అక్షరటుడే, కామారెడ్డి:** కామారెడ్డి న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. స్నేహితుడి కుటుంబానికి రుణం ఇప్పిస్తానని మోసం చేయడమే కాకుండా కుటుంబంలోని ఆరుగురిని హత్యచేసిన నిందితుడికి న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. వివరాల్లోకి వెళ్తే.. 2023 డిసెంబర్ 23న సదాశివనగర్ మండలం భూంపల్లి శివారులో గుర్తు తెలియని మహిళను దహనం చేశారనే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్‌కు చెందిన మెడిద ప్రశాంత్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మరొక ఐదుగురిని హత్య చేసినట్టు తేలింది. నిందితుడు ప్రశాంత్ తన స్నేహితుడైన పూణే ప్రసాద్ ఇంటిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకుని రుణం ఇప్పిస్తానని ప్రసాద్‌ను నమ్మించాడు. నెలలు గడుస్తున్నా రుణం ఇప్పించకపోవడంతో ఒకరోజు ప్రశాంత్‌ను నిలదీసి అడిగాడు. దాంతో కుటుంబ సభ్యులందరిని హత్య చేస్తే రుణం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇల్లు కూడా తన సొంతం అవుతుందని ప్రశాంత్ భావించాడు. వెంటనే తన తమ్ముడు తేజ కిరణ్, మరొక వ్యక్తి గుగ్లోత్ విష్ణుకు విషయం చెప్పగా వారు సహకరిస్తామని చెప్పారు. నవంబర్ 29న విష్ణు తన స్నేహితుడైన బారోత్ వంశీకృష్ణను కూడా తోడుగా తీసుకుని రాగా అందరూ కలిసి ప్రసాద్‌ను మాక్లూర్ శివారులోని అడవిలోకి తీసుకెళ్లి హత్య చేసి అక్కడే గుంత తీసి పాతిపెట్టారు. మరుసటి రోజు ప్రసాద్ భార్య రమణి అలియాస్ శాన్వికను ప్రసాద్ రమ్మంటున్నాడని నమ్మించి కారులో తీసుకెళ్లి తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. మృతదేహాన్ని బాసర బ్రిడ్జిపై నుంచి నీటిలో పడేసి వెళ్లిపోయారు. అనంతరం ప్రసాద్ చిన్న చెల్లెలు శ్రావణిని అన్నా వదిన ఫలానా చోట ఉన్నారని మాచారెడ్డికి తీసుకుని వెళ్లి అక్కడినుంచి కారులో చేగుంటకు వెళ్లారు. అక్కడ శ్రావణిని హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు. డిసెంబర్ 5న ప్రసాద్ కవలపిల్లలు చైత్రిక, చేత్రికలను అమ్మానాన్నల వద్దకు వెళదామని బాసర వైపు తీసుకెళ్లి ఇద్దరిని తాడుతో గొంతు ఊపిరాడకుండా చేసి హత్యచేసి బ్రిడ్జిపై నుంచి పడేశారు. 13న ప్రసాద్ పెద్ద చెల్లెలు స్వప్నను హత్యచేసి భూంపల్లి శివారులో పెట్రోల్ పోసి దహనం చేసి కారులో వెళ్లిపోయారు. ఈ హత్యలన్నింటికీ ప్రసాద్ తల్లి ఒడ్డెమ్మ కూడా సహకరించింది. దాంతో పోలీసులు అందరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కోర్టులో పోలీసులు సాక్ష్యాధారాలు సమర్పించగా ప్రధాన నిందితుడు ప్రశాంత్‌కు ఉరిశిక్షతో పాటు రూ.8వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ సంచలన తీర్పు చెప్పారు. అలాగే గుగ్లోత్ విష్ణు, ప్రశాంత్ తల్లి ఒడ్డెమ్మలకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. మరొక ఇద్దరు నిందితులైన తేజ కిరణ్, వంశీకృష్ణలు నేరం చేసిన సమయానికి మైనర్లు కావడంతో వారిపై విచారణ కొనసాగుతోంది.

## కమ్మర్‌పల్లి జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ



**అక్షరటుడే,కమ్మర్‌పల్లి;** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్య, వీడీసీ ఛైర్మన్ భోగ రామస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తొంటి దేవన్న పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో గురువులు చెప్పిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయన్న, ఉప్లూరు హెచ్ఎం రాజన్న, తపస్ మండల అధ్యక్షుడు సల్లూరి కిషన్ గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

## భరతనాట్యం ప్రదర్శన



**అక్షరటుడే, కోటగిరి:** పోతంగల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్పైక్ మాకే సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యకారిణి శృతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు భరతనాట్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏదైనా పని మొదలు పెట్టేటప్పుడు, భరతనాట్యంలో ముందుగా గణనాథుడి పూజతో ప్రారంభిస్తే అంతా శుభం జరుగుతుందన్నారు. విద్యార్థులకు భరతనాట్యంపై ఆసక్తి ఉంటే తాము నేర్పిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం నాగనాథ్, ఉపాధ్యాయులు షబానా, రాఘవమ్మ, ఇందిరా ప్రియదర్శిని, హన్మాండ్లు, వనజ, రమాదేవి, చందర్, మంజుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కార్పొరేషన్‌లో గెలుపొందిన అభ్యర్థులు వీరే..




అగ్గు భోజన
డివిజన్ – 1 (కాంగ్రెస్)

మారంపల్లి మోహన్
డివిజన్ – 2 (బీజేపీ)

చింత ప్రసూన
డివిజన్ – 3 (బీజేపీ)

వీరమాచినేని ప్రమోద్
డివిజన్ – 4 (బీజేపీ)



యాదాల నరేశ్
డివిజన్ – 5 (బీజేపీ)

స్రవంతి రెడ్డి
డివిజన్ – 6 (బీజేపీ)

నిమ్మల శ్రవణ్‌కుమార్
డివిజన్ – 7 (బీజేపీ

మఠం పవన్
డివిజన్ – 8 (బీజేపీ)

కెతావత్ సురేఖ
డివిజన్ – 9 (కాంగ్రెస్)

మహమ్మద్ అన్వర్
10వ డివిజన్ (కాంగ్రెస్)

ఫరీన్ బేగం,
డివిజన్ – 11 (కాంగ్రెస్)

దుమాలే అరుంధతి
డివిజన్ – 12 (కాంగ్రెస్)



హరీచంద్
డివిజన్ – 13 (కాంగ్రెస్)

మీర్ ముంతాజ్‌అలీ
డివిజన్ – 14 (ఎంఐఎం)

మహమ్మద్ సిరాజ్ అహ్మద్
డివిజన్ – 15 (ఎంఐఎం)

పంచరెడ్డి అనిత
డివిజన్ – 16 (బీజేపీ)

గంధం మమతా
డివిజన్ – 17 (బీజేపీ)

పసునూరి రమేశ్
డివిజన్ – 18 (బీజేపీ)

నాగోల్ల లక్ష్మీనారాయణ
డివిజన్ – 19 (బీజేపీ)

న్యాలం సునీత
డివిజన్ – 20 (బీజేపీ)



పంచరెడ్డి లలిత చరణ్
డివిజన్ – 21 (కాంగ్రెస్)

పుల్గం సాయివైష్ణవి సుధా
డివిజన్ – 22 (బీజేపీ)

విజయ మల్లేశ్ యాదవ్
డివిజన్ – 23 (బీజేపీ)

సుమిత్ర కిషోర్
డివిజన్ – 24 (బీజేపీ)

చింతకాయల రాజేందర్
డివిజన్ – 25 (బీజేపీ)

బంటు రాము
డివిజన్ – 26 (బీజేపీ)

కల్సెఅర్చనచిరంజీవి
డివిజన్ – 27 (బీజేపీ)

మల్కాయి మహేందర్
డివిజన్ – 28 (బీజేపీ)



హజారా బేగం
డివిజన్ – 29 (కాంగ్రెస్)

అబ్దుల్ సలీమ్
డివిజన్ – 30 (ఎంఐఎం)

నసీమా బేగం
డివిజన్ – 31 (ఎంఐఎం)

సారా అమీనా
డివిజన్ – 32 (ఎంఐఎం)

ఫర్హానాజ్
డివిజన్ – 33 (కాంగ్రెస్)

బంటు ప్రీతి
డివిజన్ – 34 (బీజేపీ)

ఎర్రం సుధీర్
డివిజన్ – 35 (బీజేపీ)

ధాత్రిక రేవతి పరమేశ్వర్,
డివిజన్ – 36 (బీజేపీ)



విజయలక్ష్మి
డివిజన్ – 37 (బీఆర్ఎస్)

ప్రవీణ్ యాదవ్
డివిజన్ – 38 (కాంగ్రెస్)

సుమిత్ర కిషోర్
డివిజన్ – 39 (బీజేపీ)

సింగారం నరేందర్
డివిజన్ – 40 (కాంగ్రెస్)

బొంబోతుల పూజిత
డివిజన్ – 41 (కాంగ్రెస్)

బెల్లాల్ శశాంక్‌రెడ్డి
డివిజన్ – 42 (బీజేపీ)

ఎర్రం గంగాధర్
డివిజన్ – 43 (కాంగ్రెస్)

బట్టు రాఘవేందర్
డివిజన్ – 44 (బీజేపీ)



బొబ్బిలి సువర్ణ
డివిజన్ – 45 (బీజేపీ)

హర్షద్ పాషా
డివిజన్ – 46 (ఎంఐఎం)

మనోహర్
డివిజన్ – 47 (కాంగ్రెస్)

ప్రసన్న శ్యామల సత్యపాల్
డివిజన్ – 48 (బీజేపీ)

ఉమారాణి
డివిజన్ – 49 (కాంగ్రెస్)

జగదీష్ కులకర్ణి
డివిజన్ – 50 (బీజేపీ)

అబ్దుల్ అలీ బగ్దన్
డివిజన్ – 51 (ఎంఐఎం)

షకీల్ అహ్మద్
డివిజన్ – 52 (ఎంఐఎం)



హీనా కౌసర్
డివిజన్ – 53 (ఎంఐఎం)

సల్మా తహసీన్
డివిజన్ – 54 (ఎంఐఎం)

ఇద్రిస్ ఖాన్
డివిజన్ – 55 (ఎంఐఎం)

అథర్‌ఉన్నీసా బేగం
డివిజన్ – 56 (ఎంఐఎం)

సేనా జేబ్
డివిజన్ – 57 (ఎంఐఎం)

అబూద్‌బిన్ అబ్దుల్
డివిజన్ – 58 (కాంగ్రెస్)

రఫత్ పర్వీణ్
డివిజన్ – 59 (కాంగ్రెస్)

అస్రా నజ్నీన్
డివిజన్ – 60 (కాంగ్రెస్)